<u>పత్రికా ప్రకటన</u>

తేదీ: <u>14-10-2025</u>

**07-12-2025** న జరుగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (NMMS) కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఆన్లైన్ అప్లికేషన్ ను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ **www.bse.ap.gov.in** నందు అందుబాటులో ఉంచడమైనది. ఈ పరీక్షకు నమోదు చేసుకొనుటకు **చివరి అవకాశంగా 25-10-2025** వరకు పొడిగించడమైనది. తదుపరి ఎటువంటి పొడిగుంపు ఇవ్వబడదు, ఇదే చివరి అవకాశం. పరీక్ష రుసుము చెల్లించుటకు చివరి తేదీ **27-10-2025**, ప్రింటెడ్ నామినల్ రోల్ మరియు <u>ఒరిజినల్ SBI కలెక్ట్ రశీదును</u> సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించుటకు చివరి తేదీ **29-10-2025** మరియు విద్యాశాఖాధికారి వారి లాగిన్ లో అప్లికేషన్ ధృవీకరించుటకు చివరి తేదీ **31-10-2025.** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలు మరియు వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుచూ, 7 వ తరగతి లో 55% మార్కులు (SC మరియు ST వారికి 50%) వచ్చి, కుటుంబ సంవత్సరాదాయం రూ. **3,50,000**/- లోపు ఉన్న విద్యార్థులు అందరూ కూడా ఈ పరీక్ష వ్రాయుటకు అర్హులే. నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డ్ లో ఉన్న విధంగానే విద్యార్థి పేరు, తండ్రి పేరు నమోదు చేయవలెను. **దరఖాస్తు చేసుకొనుటకు ఎటువంటి ధృవపత్రాలు అవసరం లేదు గాని పరీక్ష వ్రాసే సమయమునకు అన్ని ధృవపత్రాలు ఖచ్చితంగా సిద్ధం చేసుకొనవలెను.** పరీక్ష రుసుము ఓ.సీ, బి.సి విద్యార్థులకు రూ.100/- మరియు యస్.సి, యస్.టి విద్యార్థులకు రూ. 50/-. పూర్తి వివరముల కొరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్ సైటు **www.bse.ap.gov.in** నందు గానీ లేదా సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో గాని తెలుసుకొనవలసినదిగా ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డా||కె వి శ్రీనివాసులు రెడ్డి గారు తెలియజేసారు.

DR K V SRINIVASULU REDDY
సంచాలకులు
ప్రభుత్వ పరీక్షల కార్యాలయం

Digitally signed by
KARNATI VENKATA SRINIVASULU REDDY
Date: 14-10-2025 16:46:18